06ATP27_06ATP27.qxd 14-11-2022 PM 10:09 Page 1



# జగనన్న కాలనీలు బోగస్

- భూసేకరణ పేరుతో దోచుకున్న నాయకులు- మౌళిక సదుపాయాలు కరవు- జిల్లాలో 38,076 ఇళ్ళలో 7,500 ఇళ్లు మాత్రమే పూర్తి - జనసేన నాయకుల వెల్లడి


మాట్లాడుతున్న చిలకం మధుసూధనరెడ్డి

**ధర్మవరం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న కాలనీల నిర్మాణం అంతా బోగస్ అని, జనానికి పెద్ద ఎత్తున మోసం జరుగుతోం దని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధనరెడ్డి వాపోయారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు తాము నిర్వహించిన 'జగనన్న ఇళ్ళు - పేదలకు కన్నీళ్లు' కార్యక్రమంలో పలు అవినీతి అక్రమాలు వెళ్ళడిఅయ్యాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమం ద్వారా జగనన్న కాలనీలలో జరిగిన అవినీతిని ప్రజలకుతెలియజేయాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. కాలనీలలో కనీసం మౌళిక సదుపాయలు కూడా లేవని, అనువుకాని ప్రాంతాల్లో పలు కాలనీలను నిర్మిస్తున్నారనిఆయన వాపోయారు. శ్రీసత్యసాయి జిల్లాలో 38,076 ఇళ్ళు మంజూరు కాగా కేవలం 7,500 ఇళ్ళు మాత్రమే పూర్తయ్యాయని ఆయన విమర్శించారు. ఈ నెల 12,13,14 తేదీలలో తాము పలు జగనన్న కాలనీలను సందర్శించి లబ్దిదారులతో మాట్లాడినట్లు తెలిపారు. భూసేకరణ పేరుతో నిధులు దోచుకున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. నివాస యోగ్యంకాని కొండలు, గుట్టలు, వంక ప్రాంతాల్లో కాలనీలను నిర్మిస్తున్నట్లు తాము గమనించామన్నారు. సిఎం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే జనసేన మోకాలు అడ్డుతోందని పుట్టపర్తిఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి అనడం విడ్డూరమన్నారు. రెండవ సారి జగన్‌మోహన్‌రెడ్డిని సిఎంచేయాలని ప్రజలు తహతహలాడుతున్నారని అనడం సిగ్గుచేటన్నారు. రాజకీయాల్లో ఎత్తులకుపైఎత్తులు వేయడం సహజమన్నారు. జగనన్న కాలనీల్లో నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశాలకు తాము సిద్ధమని,ఎప్పుడు ఎక్కడకురావాలో చెప్పాలని ఆయనవాదించారు.పత్తిచంద్రశేఖర్ మాట్లాడుతూ గృహనిర్మానానికి కేంద్రం రూ.1.50లక్షలు ఇస్తుండగా కేవలం రూ.30వేలు మాత్రమే రాష్ట్రప్రభుత్వంఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. జగనన్నకాలనీల లబ్దిదారులను తమతో కలవనీయకుండా భయపెడుతున్నారని ఆయన వాపోయారు. వచ్చే ఎన్నికల్లో జనం గుణపాఠం చెబుతారని ఆయనతెలిపారు. సమావేశంలో రామాంజి పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో ధరల పెరుగుదలతో పేదవారి జీవితాలు అతలాకుతలం

- పేదలు కడుపు నిండా అన్నం తినడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు- తేదేపా నాయకులు


పేదలకు భోజనం వడ్డిస్తున్న తెలుగు దేశం పార్టీ నాయకులు

**ధర్మవరం క్రైం, నవంబర్ 14 ప్రభాత వార్త** : వైసీపీ ప్రభుత్వ అసమర్థతో నిత్యావసర ధరల పెరుగుదలతో పేదవారి జీవితాలు అతలాకుతలమయ్యాయని తేదేపా నాయకులు వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ధర్మవరం నియోజకవర్గ బాధ్యులు పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ప్రతి సోమవారం అన్నాక్యాంటీన్లద్వారా పేదలకు ఉచితభోజనాన్ని అందించడంలో భాగంగా సోమవారం అన్నా క్యాంటీన్‌ను 14వ రోజు పట్టణంలో కొత్తపేట సర్కిల్‌లో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కొత్త పేట సర్కిల్‌లో ఉన్న ప్రజలు, రైల్వే ప్రయాణికులు పెద్ద ఎత్తున హాజరై ఉచిత భోజన సదుపాయాన్ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తేదేపా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీప్రభుత్వం వచ్చినతర్వాత పేదవాడు కడుపు నిండా తినడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలతో పేదవాడికి జీవితం పూట గడవడానికి కూడా దుర్లభంగా ఉందని ప్రభుత్వ అసమర్థతను ఎత్తి చూపారు. తేదేపా హయాంలో అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రతి ఒక్కరు కడుపు నిండా భోజనం చేసి అవకాశం ఉండేదని, అన్నా క్యాంటీన్లను తొలగింపుతో వైసీపీ ప్రభుత్వం పేదవాడి పొట్ట కొట్టిందని అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు ఉచిత భోజనం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చేది తెలుగు దేశం ప్రభుత్వమేనని ప్రతి పేదవాడి ఆకలి తీరుస్తామని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. నేటి అన్నా కా ్యంటీన్ నిర్వహణకు తన వంతు సహాయం చేసిన దాత బి.గోవిందరాజులుని తేదేపా నాయకులు అభినందించారు.

# నెహ్రూకు ఘన నివాళులు

- గ్రంథాలయ వారోత్సవాలలో విద్యార్థుల నివాళులు

**సోమందేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త** : భారతదేశ మాజీ ప్రధాని, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖ ఆవరణంలో విద్యార్థులు, అధికారులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. 55వ గ్రంథాలయ వారోత్సవాలను బాలల దినోత్సవం నెహ్రూ జయంతి సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కె.మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి చేసిన సేవలను తొలిప్రధానిగా భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడిన విషాలను విద్యార్థులకు వివరించడం జగింది. అనంతరం పిల్లతో గ్రంథాలయం వల్ల కలిగె ఉపయోగాలపై ప్రతిజ్ఞ చేయించారు. జనగనమన జాతీయ గీతాలాపణతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎలిమెంటరీ స్కూల్ హెచ్‌ఎం లక్ష్మిభాయ్, ఉర్దు స్కూల్ హెచ్‌ఎం సాబుసాబేగం, విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు ప్రజలు ఉన్నారు.

# గ్రామస్తాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బి.కె.పార్థసారధి


సమావేశంలో మాట్లాడుతున్న బికె.పార్థసారధి

**పెనుకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గానికి చెందిన క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు అవగాహన సదస్సు నిర్వహజంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు సైనికుల పోరాటం చేయాలన్నారు. క్లస్టర్ పరిధిలోని ఓటర్లను ప్రభావితం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**గుడిబండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : మండల వ్యాప్తంగా జవహర్‌లాల్‌నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా చిగతుర్పి అంగన్‌వాడీ కేంద్రంలో , కల్లురొప్పం పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా బాలలకు అవసరమైన సామాగ్రిని దాతలు అందించారు. ఈ క్రమంలో రాళ్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని కల్లురొప్పం పాఠశాలలో సర్పంచు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో దాత సుబ్రహ్మణ్యం, బాషా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు తదతర సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు, నగేష్, వీణకుమారి, మంజునాథ్ అనితమ్మ అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో నిర్మాణాలకు, అధికారుల లెక్కలకు పొంతనే లేదు

-మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జనసేన నిరసన
-గృహనిర్మాణశాఖ కార్యాలయంలో అధికారులతో నిర్మాణాలపై ఆరా


గృహనిర్మాణశాఖ డీఈఈ హనుమప్పతో మాట్లాడుతున్న నాయకులు

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : లేఅవుట్లలో జరుగుతున్న గృహాల నిర్మాణాలకు, గృహనిర్మాణ శాఖ, గ్రామ, వార్డు నచివాలయాల్లో అధికారులు చెబుతున్న లెక్కలకు పొంతనే లేదని జనసేన పార్టీ విమర్శించారు. పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వివిధ లేఅవుట్లలో ఇంటి నిర్మాణాలను పరిశీలించిన జనసైనికులు సోమవారం గ్రామ, వార్డు సచివాలయాలు, గృహనిర్మాణశాఖ కార్యాలయాలకు వెళ్లి ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ 3 రోజులపాటు లేఅవుట్లలో పర్యటించి ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న తీరును పరిశీలించామని నిర్మాణాలు చాలా మందకొడిగా సాగుతున్నాయన్నారు. అనేకమంది లబ్దిదారులు బిల్లులు మంజూరుకాక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అధికారులు పేపర్ల మీద చూపెడుతున్న లెక్కలకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణాలకు పొంతనే లేదని విమర్శించారు. ప్రభుత్వం అంకెల గారడి మానుకొని వాస్తవ పరిస్థితులను బేరీజు వేసుకొని పేదలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు నాగేంద్ర, రాజేష, అబ్దుల్లా, మల్లికార్జున, వెంకి, ప్రియతమ్, మునికుమార్, భోగేష్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 55వగ్రంథాలయ వారోత్సవాలు


గ్రంథాలయ వారోత్సవాలు, నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**పెనుకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : పెనుకొండ శాఖ గ్రంథాలయంలో సోమవారం నెహ్రూ జయంతి సందర్భంగా 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి ఆయన దేశానికిచేసిన సేవలనుకొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తొలి ప్రధానిగా ఆయన చేసిన సేవలు వివరించారు. పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞచేయించారు. జనగణమనజాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.మహబూబ్‌బాషా, రిటైర్డ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు షమివుల్లా, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఇకెవైసి చేస్తేనే పీఎం కిసాన్


సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ శేఖర్ నాయక్

**అగళి, నవంబర్ 14 ప్రభాతవార్త** : ఇకెవైసి చేస్తేనే పిఎం కిసాన్ సమ్మాన్ యోజన నిధి రైతుల ఖాతాల్లోకి జమా అవుతుందని ఏఓ శేఖర్ నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా హళ్లికెర, ఇనగలూరు, మధూడి, పి.బ్యాడిగెర, అగళి, కోడిపల్లి తదితర రైతు భరోసా కేంద్రాలను ఏఓ సందర్శించి ఈకెవైసి గురించి సిబ్బందికి వివరించారు. తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రాల్లో ఈకెవైసి చేయాలని సూచించారు. అదే విధంగా రాబోవు సీజన్‌లో వేరుశనగ సాగు చేసే రైతులకు 40 శాతం సబ్సిడితో విత్తన కాయలు ఇస్తామని అందుకు అవి అవసరమైన రైతులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. క్రాప్ బుకింగ్ ఇప్పటికే పూర్తి అయిందని వాటి సవరణలపై రైతులు అర్జీలు ఇచ్చారని, సవరణలను సత్వరమే చేస్తామని వారు తెలిపారు. వీరి వెంట ఏఈఓలు ద్రాక్షాయని, దిల్షాద్, వసంతనాయక్, చంద్ర, శివకుమార్, సాయి, జాన్‌పాల్, దినేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు


బాలల దినోత్సవంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

**అగళి, నవంబర్ 14 ప్రభాతవార్త** : నవంబర్ 14న దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ప్రతియేటా జరిగే బాలల దినోత్సవాన్ని అగళి కెజిఎ గుప్తా పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుప్తా కళాశాల ఉపాధ్యక్షులు దేవరాజు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని దివంగత నెహ్రూకు పిల్లలంటే చాలా మమకారమని, అందుకే వారి పుట్టిన రోజును బాలల దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. 1889 నవంబర్ 14న నెహ్రూ జన్మించారని చిన్నారులకు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చక్కగా నెహ్రూ గురించి వివరించారు. ఈ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ హనుమంతరాయప్ప, కోఆర్డినేటర్ శివప్ప, ట్రస్టీ కిష్టప్ప, ప్రధానోపాధ్యాయులు భద్రప్ప, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం


విద్యార్థులకు బహుమతి ఇస్తున్న ఉపాధ్యాయుడు

**మడకశిర నవంబర్ 14 ప్రభాతవార్త;** మండల పరిధిలోని టిడిపల్లి గ్రామంలోని పాఠశాలలో సోమవారం ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకొన్నారు. బాలల దినోత్సవ సందర్భంగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగానివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు హనుమంతరాయప్ప మాట్లాడుతూ పండిత్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని అందుకే ఆయన పుట్టనరోజును బాలల దినోత్సవంగా జరుపుకొంటున్నామని అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయుడు టి.ఆదినారాయణ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిప్పేస్వామి,సరిత తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**రామగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త** :
గరిమాకులపల్లి నుంచి పేరూరు వరకు 18 కిలోమీటర్లు రైతుల కోసం పాదయాత్ర చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత. పాదయాత్రలో భాగంగా ప్రతి గ్రామంలోని రైతులకు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడి ఇన్సు రెన్స్ డ్రిప్ పరికరాలు తదితరులపై రైతులతో మాట్లాడుతూ.. మహిళలు ఆయా గ్రామాల్లో ముగ్గులు వేసి హారతులు ఇచ్చి గుమ్మడికాయలతో దిష్టి తీసి సునీతతోపాటు నడిచిన ప్రతి ఒక్క మహిళకు, రైతులకు నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రామగిరి మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి, తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్‌నాయుడు, గుర్రం శీను, శ్రీరామ్‌నాయక్, రఘురాం, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నీతిమాలిన రాజకీయాలు మానుకో..!

-విలేఖరుల సమావేశంలో మండిపడిన వైసీపీ నాయకులు


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : రాష్ట్రంలో జనసేన అధినేత నీతిమాలిన రాజకీయాలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని వైసీపీ నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాన్నం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, సర్పంచ్ మీనుగ లలిత, మార్కెట్ యార్డు ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యం.బసవరాజు తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న బృహత్తర సంకల్పంతో సీయం జగన్ 17వేల కాలనీల్లో 30 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టగా తొలివిడతలో 18 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మాత్రం కళ్లుండి గుడ్డివాడిగా నటిస్తూ చంద్రబాబుకు వత్తాసు రాజకీయాలు చేస్తూ వైసీపీ ప్రభుత్వంపై బురద చల్లేలా ఇళ్ల నిర్మాణాలు జరుగడంలేదని లబ్దిదారులు ఆసక్తి చూపడంలేదని మాట్లాడుతున్నారని విమర్శించారు. 3 రోజుల నుండి ఆ పార్టీ నాయకులు జగనన్న లేఅవుట్లలో పర్యటిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ యాగి చేస్తుంటే లబ్దిదారులే వారిని చీదరించుకొంటున్నారన్నారు. ఉరవకొండ మండలంలో 3,300 ఇళ్ల నిర్మాణం జరుగుతుండగా దాదాపు 600 ఇళ్లు ఇప్పటికే పూర్తి అయి కాలనీలు కాకుండా కొత్త ఊళ్లు ఏర్పడుతున్నాయన్నారు.ఈ సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ చిదంబరి, వైసీపీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, జోగి భీమ, ఓబులేసు, ఓబయ్య, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

- చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు


నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాత వార్త** : పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి వై.ప్రతాప్‌రెడ్డి ఉదయం వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి దివంగత మాజీ ప్రధాని చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని వాటిని ప్రతిఒక్కరూ వినియోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

# పశువుల మందులు, టీకాలు అందుబాటులో ఉంచండి

- స్పందన కార్యక్రమంలో విన్నవించిన సీపీఎం నాయకులు


వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : పశువులు ఇటీవలి కాలంలో ముద్దచర్మ వ్యాధికి గురవుతున్నాయని వ్యాధిని అరికట్టడానికి అవసరమైన మందులు, టీకాలను పశువైద్యశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు ఎన్.మధుసూదన్, బి.జ్ఞానమూర్తి, ఎ.రంగారెడ్డి, కె.సిద్దప్ప కోరారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఈ మేరకు సీఎస్‌డీటీ రమేష్‌బాబుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలో వివిధ రకాల వ్యాధులతో పశువులు మృత్యువాత పడుతున్నాయని అయితే పశు వైద్యశాలల్లో మాత్రం మందులను అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం ఆలసత్వం ప్రదర్శిస్తోందన్నారు. పశువులకు మందులు, టీకాలు వేయడంలో పశు వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి టీకాలువేసి మందులు అందించాలని కోరారు.

# మిరప రైతులకు ఎకరాకు రూ.1.2 లక్షలు పరిహారమివ్వాలి

-వ్యవసాయశాఖ ఏడీ పద్మజకు విన్నవించిన రైతు సంఘం


వ్యవసాయశాఖ ఏడీ పద్మజకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : విల్ట్, నల్లి తెగులు సోకడంతో ఉరవకొండ ప్రాంతంలో వేల ఎకరాల్లో రైతులు మిరప పంటను తొలగించారని బాధిత రైతులకు ప్రభుత్వం ఎకరాకు 1.2 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ఈమేరకు నాయకులు వ్యవసాయశాఖ ఏడీ పద్మజకు ఉరవకొండలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎ.రంగారెడ్డి, బి.జ్ఞానమూర్తి, ఎన్.మధుసూదన్, కె.సిద్దప్ప తదితరులు మాట్లాడుతూ నియోజకవర్గంలో 53వేల ఎకరాల్లో మిరప సాగుకాగా భారీ వర్షాల కారణంగా పంట తెగుళ్ల బారిన పడగా రైతులు ఇప్పటికే వేల ఎకరాల్లో పంటను తొలగించుకున్నారని అయితే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పంటనష్టాన్ని ఇప్పటికీ అంచనా వేయకపోవడం దారుణమన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని ఒక ఎకరాకు 35 నుంచి 40వేల రూపాయలు గుత్తకు తీసుకొని 80వేల రూపాయలు పెట్టుబడిపెట్టి పంట పెడితే తెగుళ్లు రైతులను ముంచేశాయని వివరించారు.

# రుక్మిణీ రంగనాథస్వామి వార్షికోత్సవ పూజల్లో బికె.

**రొద్దం, నవంబర్ 14 ప్రభాతవార్త** : మండల కేంద్రంలోని రుక్మిణి రంగనాథస్వామి ప్రథమ వార్షికోత్సవ పూజలు సోమవారం ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా టిడిపి ఇంచార్జ్ పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, మురళీ, ఈసీ హరీష్, చంద్రశేఖర్ నాయుడు, పెద్ద చిక్కలరెడ్డి, అక్బర్, చంద్ర, నాగభూషణం, బెల్దారి కృష్ణ, రుద్రసాయి, రొద్దకంపల్లి నాగరాజు, కల్లుకుంట హరీష్, శంకర్ లు పాల్గొని రుక్మిణి రంగనాథ్ స్వామి వార్లను దర్శించుకుని పలు పూజలు, అభిషేకాలు చేయించుకుని మొక్కు కున్నారు. రుక్మిణి రంగనాథస్వామి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని భక్తిని చాటుకున్నారు.


వార్షికోత్సవ పూజల్లో బికె.

# పశువైద్యశాలలో వైద్యులను నియమించండి

- తెదేపా రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాసమూర్తి


మాట్లాడుతున్న తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి

**గుడిబండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : గుడిబండ రాళ్లపల్లి గ్రామంలో ముద్ద చర్మ వ్యాధితో పశువులు మృతి చెందాయి. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పశువైద్య శాలను సందర్శించి ముద్ద చర్మ వా ్యధికి తగిన చికిత్స అందించి పశుసంపదను కాపాడాలని పశు వైద్యాధికారి డాక్టర్ జైకుమార్‌ను కోరారు. అలాగే ఇటీవల మడకశిర నయోజకవర్గంలో ముద్ద చర్మవ్యాధి ప్రభలుతోందని రైతులు జాగ్రత్తగా ఉండి తమ పశువులన్నింటికీ టీకా వేయించాలని, వ్యాధి సోకిన పశువులను మంద నుంచి వేరుచేసి తగిన చికిత్స పొందాలని రైతులను కోరారు. మడకశిర నియోజకవర్గంలో 12 పశు వైద్యుల పోస్టులు ఉండగా కేవలం ముగ్గురే పశు వైద్యులు ఉన్నారని, వైద్యుల కొరత వల్ల సకాలంలో పశువులకు చికిత్స అందక వ్యాధి ప్రబలుతోందని పశువైద్యాధికారుల ఖాళీలను భర్తీ చేయాలని రైతు భరోసా కేంద్రాలలో సగానికి పైగా ఖాళీగా ఉన్న వారి అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.సుబ్రహ్మణ్యంను కోరారు. వ్యాధితో పశువులు మృతి చెందితే పాడి పశువులకు మాత్రమే ఎక్స్‌గ్రేషియో ఇస్తున్నారని వ్యవసాయానికి ఉపయోగించే ఎద్దులకు కూడా ఎక్స్‌గ్రేషియో వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి మాజీ సర్పంచు లక్ష్మినారాయణ, డాక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకం పనులపై సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎపిడి లక్ష్మినారాయణ

**గుడిబండ, నవంబర్ 14 ప్రభాతవార్త** : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎపిడి లక్ష్మినారాయణ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీల హాజరు శాతం పెంచాలని అలాగే జాబ్‌కార్డులు కలిగిన వారికి వంద రోజుల పనిదినాలు పూర్తి చేసేందుకు పనులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ భార్గవి, ఈసి లక్ష్మినాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు మారేగౌడ్, శ్రీనివాసులు, దాస్, వెంకటేష్, పవిత్ర రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రాళ్లపల్లిలో లంపి స్కిన్ వ్యాధి ( ముచ్చ చర్మవ్యాధి)తో పశువు మృతి

**మడకశిర టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త** : పవులను కబళిస్తున్న లంపి స్కిన్ వ్యాధి మధక శిర నియోజకవర్గం గుడిబండ మండలం రాళ్లపల్లి గ్రామంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ వ్యాధి ద్వారా 8 రాష్ట్రాల్లో పశుసంపద తీవ్రంగా నష్టపోయిన విషయం విధితమే తాజా కలెక్టర్ సైతం ఈ వ్యాధి ప్రబలకుండా పశుసంతల నివారించాలని ఆదేశించినప్పటికీ గుడిబండలో మాత్రం పశువుల సంత వారంలో రెండు రోజులపాటు నిర్వమిస్తూనే ఉన్నారు. విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పశువైద్య శాలను సందర్శించి ముద్ద చర్మ వా ్యధికి తగిన చికిత్స అందించి పశుసంపదను కాపాడాలని పశు వైద్యాధికారి డాక్టర్ జైకుమార్‌ను కోరారు. అలాగే ఇటీవల మడకశిర నయోజకవర్గంలో ముద్ద చర్మవ్యాధి ప్రభలుతోందని రైతులు జాగ్రత్తగా ఉండి తమ పశువులన్నింటికీ టీకా వేయించాలని, వ్యాధి సోకిన పశువులను మంద నుంచి వేరుచేసి తగిన చికిత్స పొందాలని రైతులను కోరారు. మడకశిర నియోజకవర్గంలో 12 పశు వైద్యుల పోస్టులు ఉండగా కేవలం ముగ్గురే పశు వైద్యులు ఉన్నారని, వైద్యుల కొరత వల్ల సకాలంలో పశువులకు చికిత్స అందక వ్యాధి ప్రబలుతోందని పశువైద్యాధికారుల ఖాళీలను భర్తీ చేయాలని రైతు భరోసా కేంద్రాలలో సగానికి పైగా ఖాళీగా ఉన్న వారి అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.సుబ్రహ్మణ్యంను కోరారు. వ్యాధితో పశువులు మృతి చెందితే పాడి పశువులకు మాత్రమే ఎక్స్‌గ్రేషియో ఇస్తున్నారని వ్యవసాయానికి ఉపయోగించే ఎద్దులకు కూడా ఎక్స్‌గ్రేషియో వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి మాజీ సర్పంచు లక్ష్మినారాయణ, డాక్టర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఐఐటి ప్రవేశ పెట్టిన ఘనత నెహ్రూదే-ప్రిన్సిపాల్


ప్రిన్సిపాల్ మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం, నవంబర్ 14 ప్రభాతవార్త** : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల నందు ప్రిన్సిపాల్ ఓబులపతి ఆధ్వర్యంలో బాలుల దినోత్సవం జరిగింది.దేశానికి స్వాతంత్ర్యం అందించడంతో భారతదేశ తొలి ప్రధానిగా నెహ్రూ అనేక సంస్కరణలు తెచ్చి నేటి విద్యార్థులకు, సమాజానికి, యువతకు ఆదర్శంగా నిలిచారని ప్రిన్సిపాల్ ఓబులపతి సోమవారం తెలిపారు. ఐఐటి ప్రవేశ పెట్టిన ఘనత నెహ్రూదేనన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలలంటే నెహ్రూకు ప్రేమ కనుక జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యమ్రాలు నిర్వహించారు. ఇందులో ఉపాధ్యాయ బృందం సంజన్న, సత్యం, వేణుగోపాల్, అల్లాబకాష్, శేఖర్, చంద్రశేఖర్, రమేష్,సాయినాథ్, అమ్మాజాన్, నాగవేణి, సుజాత, కిష్టినా, నభీనా తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలు

**రొద్దం, నవంబర్ 14 ప్రభాతవార్త** : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం గ్రంథాల అధికారి బొచ్చు నాగరాజు ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా టీచ్ కార్మెంట్ కరస్పాండెంట్ తిమ్మారెడ్డి లు పాల్గొన్నారు. నెహ్రూ దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు ఘనంగా నివాళుర్పించారు. ఎంపిపి చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, నిరుద్యోగ, యువతి యువకులు, విద్యార్థులు గ్రంథాలయంలో నైపుణ్యత, విజ్ఞాని పెంచుకున్న పుస్తకాలు ఉన్నాయని.. వాటిని చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. 15వ పుస్తక ప్రదర్శన, 16వ గ్రంథాలయ ఉద్యమ కారుల త్యాగాల స్మరణ, 17న కవి సమ్మేళనం, 18న పాఠశాల విద్యార్థులకు చిత్ర లేఖనం వ్యాచ రచన పోటీలు. 19 దిశా చట్టం, మహిళా సాధికార పై చర్య కార్యక్రమం. 20 వతేదీన డిజిటల్ గ్రంథాలయంలో ముగింపు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి బొచ్చు నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచ్ కారే ్నంటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు

**రామగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త** :రామగిరి మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మన భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సుధాకర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్‌నాయుడు, గుర్రం శీను,మనోహర్, శ్రీరామ్‌నాయక్ పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

